ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 03 మే, 2026 | పేజీలు :06


## మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం మల్రిపల్లి గ్రామంలో మల్రిపల్లి ప్రాజెక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ప్రభుత్వ విప్ ఆదేశాలను జారీ చేశారు.

# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/బోధన్:** అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు అయినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం ఆచనప్ల్లిలోని ఏఆర్ గార్డెన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి విన్పించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు చదివి విన్పించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అనుభవాలను తెలియచేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియచేస్తూ, రాష్ట్ర ప్రగతి సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. అందరి అభిప్రాయాలను క్రోడికరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడానికి, సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. జిల్లాలో అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎనలేని సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమీషన్ రూపంలో సమకూరిన రూ. 3.80కోట్ల చెక్కును మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ పద్మ, ఏసీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి



### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన రూ. 48 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకు స్థాపన చేస మాట్లాడారు900 మీటర్ల లో యావర్ రోడ్డు విస్తరణ చేయటం జరిగిందన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల లో,పట్టణం లోతాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,అమృత్ స్కీమ్ లో నిధులు ఉన్నాయి అని అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.రోటరీ పార్కు అభివృద్ధి కోసం గతంలో నిధులు కేటాయించడం జరిగింది అని గుర్తు చేశారు.కొందరు కావాలని జగిత్యాల అభివృద్ధి కి అడ్డం పడాలని చేసిన అభివృద్ధి నీ ఎవరు ఆపలేరు అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు...రాజకీయాలకు అతీతంగా అందరూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి సహకారం అందించాలని అన్నారు.జగిత్యాల పట్టణం లో రోడ్లు,డ్రైనేజీ సమస్యలు లేకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు.ప్రభుత్వంలో కలిసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,tpcc సెక్రటరీ బండ శంకర్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డా.నరహరి, De లు వరుణ్,ఆనంద్,వార్డు నాయకులు నకుమల్ల రాజు ,దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్,లవంగ రాజేందర్,వెన్నెల నరేందర్ ,లక్ష్మీ నారాయణ భరత్ ,కావేటి నవీన్ కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల నుండి మట్టి రవాణాపై

# కట్టుదిట్టమైన నియంత్రణలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో ఇటుక బట్టీలకు చెరువుల నుండి మట్టి (గ్రావెల్) రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మట్టి (గ్రావెల్), ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నీటి మట్టం తక్కువగా ఉన్న చెరువుల నుండి మట్టి తవ్వకాలకు గత సంవత్సరం సెస్ వసూలు చేసి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇదే విధానాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుతం కొదురుపాక చెరువు, రాయకుంట చెరువు, ముత్తారం చెరువుల నుండి మట్టి రవాణా కోసం 15 ఇటుక బట్టీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలో ఈ మూడు చెరువులకు మాత్రమే అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. నీరు లేని చెరువులను మాత్రమే మట్టి తవ్వకాలకు పరిగణనలోకి తీసుకుని, సాగునీటి శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్ఓసీలు మంజూరు చేయాలని ఆదేశించారు.మట్టి రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వాహన రవాణాను ఫోటోగ్రఫీ చేయాలని, ప్రతి వాహనానికి రసీదు జారీ చేయాలని తెలిపారు. వాహనాలు అధిక లోడుతో రవాణా చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానేరువాగు పరిధిలో పెద్దపల్లి వైపు ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని, కరీంనగర్ వైపు జరుగుతున్న తవ్వకాల నేపథ్యంలో అక్కడి జేసీబీలు పెద్దపల్లి వైపు రాకుండా కఠినంగా హెచ్చరించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జేసీబీలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.ఈ అంశంపై జేసీబీ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో గనుల శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీఓలు సురేష్, బి. గంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సారార్ కళాశాలకు రెండు నూతన ఎఇడిపి కోర్సుల మంజూరు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్‌లోని శ్రీరాజ రాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 202627 విద్యాసంవత్సరానికి విధ్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు రెండు నూతన అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఇడిపి) కోర్సులు మంజూరు చేయబడ్డాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ తెలిపారు. కొత్తగా బికాం బిఎఫ్ఎస్ఐ( బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ ) బిఎస్సీ హెల్త్ కేర్ ఏఇడిపి కోర్సులు ప్రారంభం కానున్నాయి. అదేవిధంగా బిఎస్సీ లైఫ్ సైన్స్‌లో మెడికల్ ఫిజియాలజీ అనే కొత్త సబ్జెక్టును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఏఇడిపి కోర్సుల ద్వారా విధ్యార్థులు సాధారణ డిగ్రీ విద్యతో పాటు సంబంధిత రంగాల్లో ప్రాయోగిక శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. బికాం (బిఎఫ్ఎస్ఐ) కోర్సు ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ , ఇన్సూరెన్స్ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. బిఎస్సీ హెల్త్ కేర్ కోర్సు ద్వారా ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రాథమిక ప్రాయోగిక పరిజ్ఞానం విధ్యార్థులకు అందించబడుతుందని, ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విధ్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా



చదువు పూర్తయ్యే సరికి ఉపాధి అవకాశాలను పొందేందుకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పి.నితిన్, టి.రాజయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూతురి బర్త్‌డే సందర్బంగా రస్నా పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండి:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూతురు రిషికశ్రీ జన్మదినం పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో పాదచారులకు రస్నా పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఆద్వర్యంలో చల్లటి రస్నా పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున స్వామి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన కమిషనర్ ల బదిలీలో శనివారం నూతనంగా బదిలీపై వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఎ.ఓ రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** శుక్రవారం హైదరాబాద్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులను సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగారావు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కౌన్సిలర్ సభ్యులు ఆకుల స్వప్న కృష్ణ, గెంట్యాల శ్యామల శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మ్యాన రవి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.

## కో ఆప్షన్ ఎన్నిక వాయిదా

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించవలసిన కోఆప్షన్ ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ నుండి కో ఆప్షన్ పోటీకి వచ్చిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగి ఉండడంతో పాటు వారి అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని సామాజిక సమతుల్యత పాటించవలసిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించే విధంగా విధంగా ఉండాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 19 మంది అభ్యర్థులు ఉండడం వల్ల ఎన్నిక ప్రక్రియలో కీలకమైన ఎ పిక్ ధ్రువీకరణను సక్రమంగా పారదర్శకంగా నిర్వహించడం కోసం సమయం తీసుకోవాల్సి వచ్చింది అన్నారు. ఎన్నిక



ప్రక్రియలో ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోపాటు సీనియర్ నాయకులతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పాలకవర్గం మీద ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన చేసి కో ఆప్షన్ ఎన్నికను పారదర్శకతతో నిర్వహిస్తామని చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## బదిలీపై వెళ్ళిన కమిషనర్‌కు వీడ్కోలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ను మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ గత రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుంచి జమ్మికుంట పట్టణ పేరును రాష్ట్రంలో పరిచయం చేసిన వ్యక్తి అని మున్సిపల్ అధికారులు కొనియాడారు. పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లలో రెండు పర్యాయాలు రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలో నిలిపిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, జె.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, ఆర్ఐ భాస్కర్, వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘం భవనానికి స్థల వితరణ

**ప్రజాపక్షం/మానకొండూర్:** మండలం లోని వేగురుపల్లి గ్రామంలో గ్రామైక్య సంఘం భవన నిర్మాణం కొరకు నిధుల మంజూరు అయ్యాయి. ఈ భవన నిర్మాణం చేయుటకు స్థలాన్ని గ్రామానికి చెందిన ముద్దసాని భాస్కర్ రెడ్డి వారి తండ్రి కీ॥ శే॥ ముద్దసాని కేశవ రెడ్డి జ్ఞాపకార్థం ఒక గుంట పావు స్థలాన్ని గ్రామ పంచాయితి సర్పంచ్ పదాల సత్యనారాయణ గౌడ్, పాలక వర్గ సభ్యులకు వితరణ చేశారు. గ్రామాభివృద్ధికి స్థలాన్ని వితరణ చేసిన ముద్దసాని భాస్కర్ రెడ్డిని శనివారం గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కట్కూరి వెంకట రెడ్డి, పాలక వర్గ సభ్యులు సన్మానించారు. మాజీ ఎంపిటిసి పున్నం మల్లయ్య,వార్డు సభ్యులు బండారి రంగయ్య, చల్లపల్లి నరసయ్య గౌడ్, రాపాక అశోక్, పత్తేం మధు, పంచాయతీ కార్యదర్శి అనిత, కరబార్ ముద్దసాని రంగారెడ్డి, అంగన్వాడి టీచర్ బి. మంజుల గ్రామస్తులు ఉన్నారు.

## పారాక్వాట్ ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** భారతదేశంలో విరివిగా ఉపయోగిస్తున్న అత్యంత ప్రమాదకరమైన గుల్మనాశిని (హెర్బిసైడ్) పారాక్వాట్ వల్ల ప్రజారోగ్యంపై పడుతున్న ప్రభావంపై చర్చించేందుకు న్యూఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మే 6న ఉదయం 11 గంటలకు ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లోని మేపుల్ హాల్‌లో ఈ కార్యక్రమం



మ్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో పారాక్వాట్ వినియోగం వల్ల తలెత్తుతున్న అధిక మరణాల రేటు, దానికి విరుగు లేకపోవడం వంటి కీలక అంశాలపై మేధావులు చర్చించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాదకర రసాయనాల నియంత్రణపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు. జరగనుంది. ఈ సమావేశానికి వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మహేష్ రెడ్డి మర్రికి ఆహ్వానం అందింది. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ సాంకేతిక భాగస్వా కార్యక్రమంలో డా.మహేష్ రెడ్డి మర్రితో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొననున్నారు.

## ఆర్‌బివిఆర్ఆర్ వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** రాజా బహదూర్ వెంకట రామ్‌రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పోలీస్ కొత్వాల్ స్వర్గీయ రాజా బహద్దూర్ వెంకటరామరెడ్డి 73వ వర్ధంతి సంధర్బంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న వారి విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, సెక్రటరీ బండ గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయాలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం బాద్యులు, రెడ్డి కుల బంధువులు, కళాశాల ఆచార్యులు, తదితరులున్నారు.

## వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/మానకొండూర్:** మండలం లోని రంగపేట గ్రామంలో శుక్రవారం అర్ధ రాత్రి వీధి కుక్కలు దాడిలో 10 గొర్రెలు మృతి చెందాయి. పశు వైద్యాధికారులు డా॥ సుష్మిత, డా॥ అరవింద్ రెడ్డి రాత్రి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మారం రాయలింగు కు చెందిన గొర్రెలపై అర్ధ రాత్రి సుమారు 2 గంటల సమయంలో వీధి కుక్కలు గొర్ర మందపై దాడి చేసాయి. ఈ దాడిలో సుమారు 50 గోర్లు తీవ్రంగా గాయల పాలు కాగా 10 గొర్రెలు మృతి చెందాయి. మృతి చెందిన గొర్ల విలువ సుమారు ఒక లక్ష యాభై రూపాయల ఆర్థిక నష్టం రైతు నష్టపోయారని సిబ్బంది గాయపడిన గొర్రెలకు టీకాలు, మందులు ఇచ్చి జాగ్రత్తలు సూచించారు. ఘటన స్థలానికి, మార్కెట్ కమ్మిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచ్ కొత్త రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ సర్పంచ్ వేల్పుల కొమురయ్య, పంచాయతీ సెక్రటరీ తిరుపతి, గొర్ల కాపర్ల సంఘ అధ్యక్షులు వచ్చి పరామర్శించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద సిరిసిల్లలో నియోజకవర్గస్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఐదుగురికి నేతన్నలకు భద్రత రూ. ఐదు లక్షల చొప్పున, నేతన్నకు భరోసా కింద రూ.2 లక్షలకు పైగా విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. మహిళా సంఘాల ఫుడ్ స్టాల్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇప్పటిదాకా అమలు చేసిన పథకాలు, భవిష్యత్ లో చేపట్టనున్న పనులపై ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపట్టామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపా




ధ్యాయులతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. 1968 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయి.. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దు..**

డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు, వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని వివరించారు. రోడ్డు ప్రమాదాలు మొత్తం తగ్గించడమే లక్ష్యమని, ఇటీవల గ్రామాల్లో ఏర్పాటు అయిన రోడ్ సేఫ్టీ కమిటీలు ..బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్మన్లు సబేరా బేగం, తలారి రాణి, రాములు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాలూచీ కోసమే టెండర్లు నిలిపివేతనా?

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ నగర ప్రజలు ప్రతిరోజు డంపింగ్ యార్డు నుంచి ఎగసిపడుతున్న పొగ, మంటలు, దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్నారని మాజీ మేయర్, కార్పొరేటర్ రవిందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు, సర్పంచులు, ముఖ్యనేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం లేవగానే పొగతో నిండిన నగరాన్ని చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కమిషన్ నిధుల ద్వారా డంపింగ్ యార్డు చెత్తను వేరు చేయడం, సిగ్రేగేషన్, తరలింపుకు రూ.2 కోట్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు టెండర్లు సైతం ఓపెన్ చేయలేదని మండిపడ్డారు. ఇంతకుముందే రూ.130 కోట్లు విలువైన పనులు కాంట్రాక్టర్లకు కట్టబెట్టడంలో అనేక అనుమానాలున్నాయని, బ్లాక్ లిస్టులో ఉన్నవారికే మళ్లీ అవకాశాలు ఇచ్చారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా వచ్చి రూ.2 కోట్ల టెండర్లను సైతం కావాలనే పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. అవినీతి అధికారులపై సాక్ష్యాధారాలతో నిరూపించినా చర్యలు లేవని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్నారు.

# సింగరేణి తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అర్జీ త్రీ, జి.యం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గని ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి తల్లి విగ్రహాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అలాగే ఆర్జీ ఓసిపి2 అనే సెల్ఫీ పాయింట్లు ప్రారంభించారు.సింగరేణి తల్లి విగ్రహాన్ని, సెల్ఫీ పాయింట్ ను తయారుచేసిన కందుల శంకరయ్య, వారి టీం సభ్యులను జనరల్ మేనేజర్ సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని వేసవికాలం తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోటా రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరీలు సురేష్, రామిండ్ల మనోహార్ తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం:** పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు ఇనుముల రమణి ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఎంపీడీవో సురేష్ తో కలిసి భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ సురేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు సొంతింటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. తమ సొంతింటి కల నెరవేరుతుండటం పట్ల లబ్ధిదారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క శేరాలు, వార్డు సభ్యులు కందునూరి ప్రశాంత్, కమల కిషన్, మహేందర్, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రాగ్ లైన్ కేబుల్ లీడ్స్ చోరీపై తగిన చర్యలు



**ప్రజాపక్షం/రామగిరి:** డ్రాగ్ లైన్ యంత్రము కేబుల్ లీడ్స్ చోరీ విషయంలో సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకుంటుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.రామగుండం3 ఏరియాలోని ఓసిపి1 ఉపరితల గని నందు (ఓ.బి) మట్టి వెలికితీత కోసం 01041986 సంవత్సరంలో డ్రాగ్ లైన్ భారీ యంత్రాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కీ:శే:నందమూరి తారక రామారావు ప్రారంభించి, దానికి పృథ్వీ భంజన్ అని నామకరణం చేశారు.అప్పుడు దాని ఖరీదు సుమారు 20 కోట్ల రూపాయలు ఉంటుందని, అట్టి యంత్రము కాలపరిమితి 30 సంవత్సరాలు కాగా, సుమారుగా 33 సంవత్సరాల పాటు (ఓ.బి) మట్టి వెలికితీతలో ఎంతో తోడ్పడడం జరిగిందని, సింగరేణి సంస్థలో అత్యుత్తమ భారీ యంత్రం గా పేరు వచ్చిందని, ఇట్టి యంత్రము 2020 సంవత్సరం కాల పరిమితి అయిపోయి, దానిని ఓసిపి1 ఉపరితల గని ఆవరణలో పెట్టడం జరిగిందని, సెక్యూరిటీ పర్యవేక్షణ ఉంటుంది. ఇటీవల యంత్రం లోపల మోటర్ మరియు జనరేటర్ కు మధ్య కనక్షన్ ఇచ్చే లీడ్స్ దొంగతనం జరిగింది.అట్టి కేబుల్ లీడ్స్ స్క్రాప్ విలువ చాల తక్కువగా ఉంటుంది. వాస్తవ విలువ అంచనా వేస్తున్నామని, దొంగతనం జరిగిన తీరుపై వివరాలను సేకరిస్తున్నామని, అంతర్గతంగా కూడా విచారణ కొనసాగుతుందని, పోలీస్ కేసు కూడా పెట్టడం జరిగిందని, ఇట్టి కేసులో నిందితులు ఎవరైన కూడా కఠిన చర్యలను తీసుకోవడం జరుతుందన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కలగకుండా జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. శనివారం ఆయన కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కనగర్తి గ్రామంలోని మారుతి, కనకదుర్గ, కొలనూర్ గ్రామంలోని సరస్వతి రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రైస్ మిల్లులను సందర్శించిన అదనపు కలెక్టర్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడ్ చేసుకుని వాహానాలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని అన్ లోడ్ చేయడంలో కాలయాపన చేయవద్దని హెచ్చరించారు.

**సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన..**

కోనరావుపేట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంకు వెళ్ళే దారిలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు



**ప్రజాపక్షం/వేములవాడ:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద వేములవాడలో నియోజకవర్గ స్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియో పాటను ప్రదర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. నేతన్నలకు భరోసా కింద 4,06,500, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. మహిళా సంఘాల ఫుడ్ స్టాల్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలియజేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, సుమారు 10 వేల కోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోరీ కేసులో నిందితుడి అరెస్ట్..



**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడిముంజ గ్రామంలో ఇటీవల జరిగిన వాహన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వేములవాడ ప్రాంతంలో జరుగుతున్న వాహన చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు గస్తీ మరియు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను వాహన చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుని వివరాలు: దామ పవన్ అలియాస్ పవన్ కళ్యాణ్, నివాసం: గోదావరిఖని. నిందితుడి వద్ద నుండి మొత్తం 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనిని రిమాండ్ కు తరలించింది. ఈ కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రామ్మోహన్, పీసీ తిరుపతి, పీసీ ఇమ్రాన్ లను సీఐ వీర ప్రసాద్ అభినందించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో నిల్వ ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ వీర ప్రసాద్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కోసం ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం శనివారం మండల కేంద్రంలో వినూత్నంగా కాన్వేసింగ్ కార్యక్రమం నిర్వహించారు.పదవ తరగతి ఫలితాలు విడుదలైన నేపథ్యంలో, విద్యార్థులను ప్రభుత్వ కళాశాల వైపు మళ్లించేందుకు అధ్యాపకులు నడుం బిగించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు ఇంటింటికీ తిరుగుతూ, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ కళాశాలలో లభించే ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని వారు స్పష్టం చేశారు.ప్రైవేట్ కళాశాలలకు వెళ్ళి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంబిఏ విద్యార్థుల స్మార్ట్ ఫెస్ట్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు స్మార్ట్ ఫెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తమ సేవ బహుమతిగా సదాశివ ఫౌండేషన్ నిర్వహకులు భీష్మాచారి ని ఎంపిక చేశారు. ఉత్తమ మహిళ ఎంటర్ప్రెన్యూర్ గా అఖిలా రెడ్డి ని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు ప్రతి ఏటా స్మార్ట్ ఫెస్ట్ అనే కాన్సెప్ట్ తో వారి యొక్క నైపుణ్యాల ప్రదర్శనకు వేదికగా ఇటువంటి మెగా ఈవెంట్ ను నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ ఇటువంటి ఫెస్టులు నిర్వహించడం వలన విద్యార్థులు తమ యొక్క మేనేజ్మెంట్ నైపుణ్యాలను మెరుగుపరచుకొనవచ్చని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు విద్యతోపాటు వివిధ రకాల సమాజ సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించ నిమిత్తం బహుమతులకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్ అధికారి పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని వేసవి కాలం దృష్ట్యా ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని, మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలియజేసారు. ఈ క్రమంలో 100 చల్ల ప్యాకెట్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి, వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, ముద్దసాని విద్యాసాగర్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా , కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సమ్మయ్య గౌడ్, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, దూలం వెంకటేష్, ఫౌండేషన్ సభ్యులు కర్రె వెంకటనర్సయ్య, మోరె మహేష్, దూలం సురేష్, పూదరి అనిల్, బండారి అనిల్, లక్కిపురం సాయి, గోనెల స్వరూప, పోలవేణి స్వరూప, ఆళ్ల పుష్పలతలున్నారు.

## గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుడి జేబుకు చిల్లు

### మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులకు జేబుకు చిల్లు పడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం వసంత విలేకరులతో మాట్లాడారు.వాణిజ్య ఎల్పిజి సిలిండర్ ధరను హఠాత్తుగా రూ. 993 పెంచడంపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 993 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం వల్ల ఒక సిలిండర్ ధర 3314 అవుతుందని,ఈ 2026 సంవత్సరంలోనే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 6 సార్లు పెంచిందని పేర్కొన్నారు.కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర విపరీతంగా పెరగడం వల్ల చిన్న హోటల్లో టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు మూతపడి వాటిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక దినోత్సవం నాడు సిలిండర్ ధరలు పెంచి మోడీ సామాన్యుల నడ్డి విరిచారని మండిపడ్డారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా సత్య ప్రణవ్ ను ప్రభుత్వం ఇటీవల నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సత్య ప్రణవ్ శనివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ అజీమ్ జన్మదినం సందర్భంగా అన్నదానం సేవా

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ జన్మదినం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పేదలు, నిరాశ్రయులు, భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ "సేవే పరమో ధర్మం" అనే సందేశాన్ని చాటిచెప్పారు. మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డాక్టర్ బూరం సంజీవ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, ఏశమేని గణేశ్, ముత్యాల రమేష్, సాజిద్, అబూజర్, పుల్ల శ్రీనివాస్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరిన 'వర్గ' పోరు.. కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు

### 30 ఏళ్ల నిబద్ధతపై 3 నెలల వలస నేతల పెత్తనమా?



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు భగ్గుమన్నాయి. పట్టణ, నియోజకవర్గ నాయకత్వాల తీరుపై సీనియర్లు, వలస నేతల మధ్య ఆధిపత్య పోరు బహిరంగ విమర్శలకు దారితీసింది. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వర్గం పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం రాజీనామా చేయాలని డిమాండ్ చేయడంతో పార్టీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ పరిణామాలపై యువజన కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. వలస నేతలే పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శివ మండిపడ్డారు. "పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా 30 ఏళ్లుగా పార్టీ జెండా మోసిన చరిత్ర జెట్టి లింగం దని, కేవలం మూడు నెలల క్రితం పార్టీలో చేరి పదవులు అనుభవిస్తున్న వారు ఆయన రాజీనామా కోరడం హాస్యాస్పదం" అని విమర్శించారు.కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికి పడిపోవడానికి నాయకత్వ వైఫల్యమే కారణమని శివ ఆరోపించారు. ఇటీవల జరిగిన కోఆప్షన్ ఎన్నికల్లో సొంత పార్టీ అభ్యర్థిని పక్కనపెట్టి ప్రతిపక్షానికి మద్దతు ఇవ్వడం వెనుక అంతర్గత ఒప్పందాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. కష్టకాలంలో కేసులు ఎదుర్కొంటూ పార్టీని నిలబెట్టిన సీనియర్లను విమర్శించే హక్కు ఎన్నికల ముందు బిఫామ్ కోసం పార్టీలో చేరిన వారికి లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి నివురుగప్పిన నిప్పులా మారిందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమావేశంలో సోమిడి రంజిత్, కమ్మం నాగరాజు, సంకేత్, బానోత్ దేవరాజ్ నాయక్, ఎం.ఏ. జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రతిష్ట తెచ్చిన ముగ్గురు విద్యార్థినులు

### ఎండపల్లిలో పాతగూడూరు స్కూల్ సత్తాసామాన్య వనరులతోనే అసాధారణ ఫలితాలు



**ప్రజాపక్షం /ఎండపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభకు కొదవ లేదని ఎండపల్లి మండలంలోని పాతగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మరోసారి నిరూపించారు. పదవ తరగతి 2026 ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి పల్లె పాఠశాల ప్రతిష్టను నిలబెట్టారు.టి. సహర్షిత, సిహెచ్. సంజన, వై. రేఖలు కఠినమైన పోటీ మధ్య అగ్రస్థానాలను దక్కించుకుని తమ ప్రతిభను చాటారు. పరిమిత వనరులు, గ్రామీణ పరిస్థితుల మధ్య కూడా లక్ష్యసాధనకు కృషి చేస్తే విజయం సాధ్యమని వారు నిరూపించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బుధు మజ్జి సత్యప్రసాద్, డిఇఒ, ఎంఇఒ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందిస్తూ, వారి విజయాన్ని ప్రశంసించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన బోధన, విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. ఈ విజయాలు గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని, పల్లె పాఠశాలల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మహమ్మద్ అజీమ్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డా. బూరం సంజీవ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశికుమార్, అమ్ముల ప్రవీణ్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా, పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ తదితరులు పాల్గొని మహమ్మద్ అజీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జగ్గసాగర్, ఆత్మకూర్ కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలంలోని జగ్గసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ, పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కోతలు పూర్తి చేసి తెచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఎక్కడ పోసిన ధాన్యం అక్కడే నిల్వ ఉండిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడిచినా ఇప్పటికీ సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రైతులు రోజులు గడుపుతూ కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని, మ్యాచర్ వచ్చినా సరైన విధంగా కొనుగోలు జరగడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు సరైన ఆదరణ లేకుండా పోయిందని, సమయానికి యూరియా, రైతుబంధు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పుడు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మరింత నష్టపోతున్నారని, వర్షాలు పడితే వరి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ సమస్యపై అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి సర్వీస్ తొలగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ అధికారి కాంట్రాక్టు ఉద్యోగి హరీష్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తూ జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు. ఆయనపై వచ్చిన అధికార దుర్వినియోగ ఆరోపణలు నిజమని తేలడంతో విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు. మహిళా ఉద్యోగులపై వేధింపులు, హాజరు రికార్డుల్లో మార్పులు చే యడం, డ్యూటీ విషయంలో ఇబ్బందులు పెట్టడం వంటి పలు ఆరోపణలపై డిసిపిఒ హరీష్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గతంలోనే 2013 వర్క్‌ప్లేస్ హరాస్మెంట్ చట్టం కింద హరీష్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు మొదట మందలించి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అయితే ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడం మళ్ళీ ఫిర్యాదులు అందటంతో కంప్లైట్స్ కమిటీ సమగ్ర విచారణ చేపట్టింది. ఆయనపై ఆరోపణలు నిజమేనని తేల్చిన కమిటీ జిల్లా అధికారులకు రిపోర్ట్ అందజేశారు. దీంతో కలెక్టర్ సత్యప్రసాద్.. డిసిపిఒ హరీష్ బాధ్యతలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, సంబంధిత బాధ్యతలు, రికార్డులను జిల్లా వెల్ఫేర్ అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారి ంది.

## కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని మల్లాపూర్ ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పాలత నరసయ్య అన్నారు. ఈ మేరకు శనివారం గుండంపల్లి గ్రామంలో మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, సంఘ అఫీషియల్ పర్సన్ ఇంచార్జి మోరపాక శ్రీనివాస్, సీఈఓ పాదం భూమేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు సంతోష్ యాదవ్, జైపాల్ రెడ్డి ,నరసయ్య, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికవర్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డా.ప్రవీణ్ అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వారు వెల్లడించారు.ఈ శిబిరంలో కన్నాపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవతిని సతీష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా డి. శ్రీనివాస్ గౌడ్ బాధ్యతల స్వీకారం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా శ్రీ డి. శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ కార్యాలయ అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని, పట్టణ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

# మా మాట వినరా ? మమ్మల్ని ఎందుకు పిలిచారు ?

## అధికారుల తీరుపై నిప్పులు చెరిగిన సర్పంచ్‌లు



**ప్రజాపక్షం / నిర్మల్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అధికారుల సమన్వయ లోపం ఏకపక్ష వైఖరి కారణంగా ప్రహసనంగా మారుతున్నాయి. శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ ప్రగతి ప్రణాళిక సమావేశం అధికారుల తీరుకు అద్దం పట్టింది. గ్రామాల్లో ప్రజలకు ముఖం చూపలేక, ఇక్కడ అధికారులకు సమస్యలు చెప్పుకోలేక సర్పంచులు పడుతున్న వేదన ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. అదనపు కలెక్టర్లు, కిషోర్ కుమార్, వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు తాము గత99 రోజుల్లో సాధించిన విజయాలను ప్రొజెక్టర్ల ద్వారా ఘనంగా వివరించారు. అంతా బాగున్నదట్లుగా సాగిన ఈ నివేదికల అనంతరం, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను వివరించేందుకు సర్పంచులకు మాట్లాడే అవకాశం కల్పించారు. తం గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, నిధుల కొరత మరియు పెండింగ్ బిల్లుల గురించి సర్పంచులు గళమెత్తగా అధికారులు వారిని మధ్యలోనే అడ్డుకోవడం వివాదానికి దారితీసింది.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు - సర్పంచుల ఆందోళన

సర్పంచులు తమ గోడు వెళ్ళబోసుకుంటుండగానే అధికారులు అసహనం వ్యక్తం చేస్తూ వారి మాటలను మధ్యలోనే ఆపివేసి కార్యక్రమాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. మమ్మల్ని కేవలం ప్రేక్షకులుగా కూర్చోబెట్టడానికే పిలిచారా అని సర్పంచులు అధికారులను సూటిగా నిలదీశారు. గ్రామాల్లో గ్రామ సభలు పెట్టినప్పుడు ప్రజలు తమను చుట్టుముడుతున్నారని కనీస మౌళిక వసతులు కల్పించలేక తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నిధుల విడుదలపై స్పష్టత లేకపోవడం చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఉన్న సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వకుండా, వారి గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని వారు మండిపడ్డారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక పేరుతో హడావుడి చేస్తున్న అధికారులు, క్షేత్రస్థాయిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇదే సమావేశంలో విద్యాశాఖలో రాబోయే విప్లవాత్మక మార్పులపై జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న కీలక సమాచారం అందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి మండలానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన వెల్లడించారు. ఒక్కో పాఠశాలలో సుమారు 1500 మంది విద్యార్థులకు సరిపడా అత్యాధునిక వసతులు, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈప్రతిష్టాత్మక పథకంలో భాగంగా నిర్మల్ జిల్లాలోని సర్సాపూర్ జి మండలంలో పబ్లిక్ స్కూలు ఏర్పాటుకు ఇప్పటికే స్థలాన్ని ప్రాథమికంగా గుర్తించినట్లు ఆయన వివరించారు. అయితే ఒకవైపు విద్యా వ్యవస్థలో ఇలాంటి సానుకూల మార్పులు వస్తున్నా మరోవైపు పాలనాపరమైన లోపాలు సర్పంచులకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధికారులు కేవలం ఏసి గదుల్లో కూర్చొని నివేదికలు తయారు చేయడం కాకుండా, పల్లె ప్రజలు పడుతున్న ఇష్టకష్టాలను స్వయంగా గమనించాలని సర్పంచులు డిమాండ్ చేశాఉ. సర్పంచుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే సహించేంది లేదని, తమ సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని వారు తీవ్రంగా హెచ్చరించారు.

## ఘనంగా మేడే దినోత్సవం



**ప్రజాపక్షం/ బాల్కొండ:** టియుసిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నడిమి గల్లీలో మేడే సందర్భంగా జెండానవిష్కరించినట్లు రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న తెలిపారు. ఈ సందర్భంగా చికాగోలో కార్మికులు తమ హక్కుల కోసం పని గంటల తగ్గింపు కోసం పోరాటం చేస్తూ ఉంటే ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి అనేక మంది కార్మికుల ప్రాణాలను తీసుకుందన్నారు. నాయకులు రజిత్, సతీష్, రాజేందర్, నిఖిల్, రత్నా, అంబారీ, పుష్ప, లక్ష్మీ గంగు పాల్గొన్నారు.

## గోడౌన్‌పరిశీలన



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ శనివారం సందర్శించారు.తనిఖీలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈవీఎంగోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ ఎన్నికల విభాగం సిబ్బంది, అగ్నిమాపక శాఖాధికారి శంకర్ తదితరులున్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాలకు చెందిన చిలివేరి శ్రీ భవ్య, మక్కల సంధ్య, గంగావేణి, అంజలిలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.ప్రభాకర్ సన్మానించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ అశోక్, ఎం.రవీందర్, కె.వినోద్, ఎం.రాము, సిఆర్‌పిలు వి.సాయిరాం, కె.సురేష్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదనం

**ప్రజాపక్షం/కొడిపల్లి:** మండల పరిధిలో శనివారం హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయంలో పూజారి మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకం, చందన అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు, లండన్‌కి చెందిన ఎన్నారై భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సేవా భావాన్ని చాటుకున్నారు. అలాగే కంచనపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కొట్టాల గ్రామంలోని వీర హనుమాన్ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి మాలదారులు అరుణ్ స్వామి బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 5న ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** రాష్ట్ర ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (టీజీఈజెఏసీ) పిలుపు మేరకు 5న జిల్లా ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయాలని ఉద్యోగ జెఏసి జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నిరాహార దీక్ష సన్నాహక సమావేశాన్ని టీఎన్‌జీఓ క ఆర్యాలయం స్వర్గీయ స్వామినాథం సమావేశ మందిరంలో టీజీఈజెఏసి జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీజీఈజెఎసి రాష్ట్ర సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధానంగా నాలుగు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 2 లోగా పీఆర్‌సీని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని, హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. 2004 ఏప్రిల్ 1 ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగులను వెంటనే ఓపీఎస్ లోనికి తీసుకురావలన్నారు. వీటితో పాటు మిగతా 64 డిమాండ్ల సాధనకు మే 5న చేపట్టే ఒకరోజు నిరాహార దీక్షను విజయవంతం చేయుటకు గాను సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున ఉద్యోగులతో తరలివచ్చి శాంతియుతంగా దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీజీఈజెఏసి నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, జాకీర్, సుధాకర్, శ్రీకాంత్, జమీలుల్లా, రమణాచారి, ఓమాజి, శ్రీనివాస్, రాజీవ్, గంగాకిషన్, వీరేందర్ సింగ్, అన్వర్‌అలీ, వినోద్, జాఫర్ హుస్సేన్, స్వామి, జ్ఞానేశ్వర్, కార్తీక్, శశికాంత్‌రెడ్డి, సృజన్‌కుమార్, ప్రవీన్ రాజ్, ధరమ్‌సింగ్, శ్రీరాములు, పురుషోత్తం, రవీందర్, సూర్యప్రకాష్, ఆంజనేయులు, అశ్విన్‌కుమార్, రాజు, మహేందర్, అనురాధ, వినీత, గంగరాజు, మంగమ్మ, వెస్లీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధి వంటివారు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజాభివృద్ధికి కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శనివారం నగరంలోని శ్రీరామ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పాలక సంస్థలో అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రంలోనే నిజామాబాద్‌ను మొదటి స్థానంలో నిలపాలన్నారు. ప్రజలు చెప్పే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత అదికారులపై ఉందన్నారు. శాఖా పరంగా ఏదైనా సమస్యలు వస్తే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపడాలని, ప్రతి శాఖాధికారి ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. ప్రజలు మద్యంకు బానిస కాకుండా ఆబ్కారీ శాఖ బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు కృషి చేయాలన్నారు. చాలా మంది మద్యానికి బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. విద్యాశాఖ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు సొంత భవనంలోకి మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏ కార్యక్రమమైనా నామమాత్రంగా కాకుండా... ప్రజలకు మేలు కలిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము, శ్రావణ్ కుమార్, జ్యోతి, మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన సమావేశం పార్టీ మీటింగ్‌లా నిర్వహించారని కౌన్సిలర్ రవి విమర్శ



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన సమావేశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ నీలం రవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు వచ్చిన ప్రజలకు, ప్రతిపక్ష ప్రతినిధులకు అవకాశం ఇవ్వకుండా సమావేశాన్ని ముగించారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకే మాట్లాడే అవకాశం కల్పించారని తెలిపారు. ఇది పార్టీ మీటింగ్ అయితే మీరే నిర్వహించుకోండి కానీ ఇది ప్రజాపాలన కార్యక్రమం కావటంతో ప్రజల తరపున మేము వచ్చి ప్రశ్నిస్తామని నీలం రవి స్పష్టం చేశారు. ప్రజాపాలన వేదిక ప్రజల సమస్యలు వినేందుకు ఉండాలని, ప్రతిపక్ష స్వరాన్ని అడ్డుకోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పటికీ గలమెత్తుతానని తెలిపారు. స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నిర్మల్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ అప్పాల కావ్య చక్రవర్తి అధ్యక్షతన శనివారం పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గంలోని ఖాళీగా ఉన్న నలుగురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికను ఏకగ్రీవంగా పూర్తి చేశారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం వివిధ వర్గాల నుండి నలుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. మైనార్టీ కోటా నుండి ఆస్మాబేగం, నోమాన్ అలీ, బిసి వర్గం నుండి మేడారం అపర్ణ, జనరల్ కేటగిరి నుండి గాజుల రవి కో అప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు చైర్మెన్ మరియు ఇతర కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమీషనర్. ఎం రవిబాబు, డి.ఇ. హరి భువన్, మేనేజర్ మారుతితో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. కొత్త సభ్యుల రాకతో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఈ సందర్భంగా చైర్మెన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పట్టపగలే దొంగతనం

ప్రజాపక్షం / తానూర్ : మండల కేంద్రంలో పట్టపగలే ఒక ఇంట్లో చోరి జరిగిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితురాలు బండారె సునీత, తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం దగ్గర బంధువు పెళ్ళి మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి బయలుదేరగా మిట్ట మధ్యాహ్నం గమనించిన గుర్తు తెలియని దొంగలు ఇంటికి ఉన్న తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 4 మాసాల బంగారం, 6 తులాల వెండితో పాటు నగదు 1 లక్ష 25 వేలను అపహరించినట్లు బాధితురాలు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్.ఐ. షేక్ జుబేర్ చోరి జరిగిన ఇంటికి వెళ్ళి పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలను వివరాలను సేకరించారు. దొంగిలించిన నేరస్తులను పట్టుకుంటమని పేర్కొన్నారు. మండల కేంద్రంలో వరుస దొంగతాలతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.

## ప్రజా ట్రస్ట్ చైర్మన్ మజ్జిగ వితరణ

ప్రజాపక్షం / భైంసా : భైంసా పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మోహన్ పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మెన్ భోస్లే మోహన్‌రావు పటేల్ అంతర్జాతీయ కార్మిక దినం సందర్భంగా (మే డే) ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా ట్రస్ట్ చైర్మెన్ మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ఎండల వల్ల కలిగే అనర్థాల గురించి మాట్లాడడం జరిగింది. మజ్జిగ అనేది శరీరాన్ని చల్లగా ఉంచదంలో, డిహైడ్రేషన్‌ను నివారించడంలో ఎండల వల్ల కలిగే ఇబ్బందులను తగ్గించడంలో ఎంతో సహాయపడుతుంది. ద్వారా ప్రజలు దాహార్తిని తీర్చుకుని ఎండల నుండి రక్షణ పొందాలని కోరడం జరిగింది.

# పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ భరోసా

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ప్రజాపక్షం / ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలం షార్ట్ సర్క్యూట్‌తో 6 ఎకరాల్లో దగ్ధమైన పంట చేను పరిశీలించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎం.ఎల్.ఎ. వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటన రైతుకి తీరని లోటు, విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందిని తగిన చర్యలకు ఆదేశాలు ఇచ్చారని ఆయన అన్నారు. నష్టపోయిన ప్రతి పైసా ప్రభుత్వం అందిస్తుందని, దగ్ధానికి గురైన పంట మొత్తాన్ని అధికారులు క్షుణ్ణంగా అధికారులు అంచనా వేయాలి, రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. వేసవిలో రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అనుకోని సంఘటనలకు నష్టం వాటిల్లుతుంది అన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత శాఖకు సమాచారం అందిస్తే కొంతైనా నష్ట నివారణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూషన్, సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వప్నల్ రెడ్డి, ఎం.ఆర్.ఓ. లక్ష్మణ్, ఏ.ఓ.నవీన్ కుమార్, ఏఈ శ్రీనివాస్, రైతులు, వ్యవసాయశాఖ అధికారులు, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా 2570వ బుద్ధ జయంతి వేడుకలు



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : పట్టణంలోని బుద్ద విహార్‌లో శుక్రవారం రాత్రి 2570వ బుద్ద జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా బౌద్ధులు ఈ పండుగను 'వేసాక్' పేరుతో ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. నేటి సమాజంలో మానవ సంబంధాలకు విలువ లేకుండా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బౌద్ధ మార్గాన్ని అనుసరిస్తున్నతరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని, అందుకే ప్రతి ఒక్కరికి బౌద్ధ ధర్మంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మనుషులందరూ సమానమే అనే భావన తీసుకురావాలన్న తపనతోనే బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్దాన్ని స్వీకరించారని ఆయన గుర్తు చేశారు. బుద్దని హిత బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్ళి హింస నిర్మూలన, సమానత్వ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం బుద్ద విహార్ కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటి ప్రతినిధులు, బౌద్ధ ఉపాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం



ప్రజాపక్షం / భైంసా : వాటోలి గ్రామంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. మొత్తం 22 మంది విద్యార్థినీ, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. గ్రామ సర్పంచ్ సి.హెచ్ సాయినాథ్, ఉప సర్పంచ్ జంగం ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, విడిసి సభ్యులు గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను శాలువాలతో సత్కరించి, అభినందన సర్టిఫికేట్లు అందజేశారు. వారి కృషిని గ్రామ పెద్దలు ప్రశంసించారు. ఈ సందర్భంగా డా. ఓం ప్రకాష్ మల్లికార్జున విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తులో సరైన గ్రూపు ఎంపిక చేసుకొని కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలన్నారు. సర్పంచ్ సాయినాథ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ప్రతి సంవత్సరం ఇలాంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నిర్మల్ పట్టణంలో నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : పట్టణంలోని దివ్యా గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్యా, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటు పడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్నికొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారి నుంచి రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు. మున్ముందు అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.విజయలక్ష్మీ, డిపిఓ శ్రీనివాస్, డి.ఎం.హెచ్.ఓ.రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ భీంరెడ్డి, ఆత్మ కమిటి చైర్మెన్ రాం రెడ్డి , ఇతర అధికారులు , సిబ్బంది ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు శాపం : రామన్న




ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు రైతులకు శాపంగా మారిందని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. శనివారం ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ చేసిన పోరాటాల వల్లే ప్రభుత్వం జొన్నల కొనుగోలుకు దిగివచ్చిందని, ఇది అన్నదాతల విజయమని పేర్కొన్నారు. ఈ నెల 5లోపు శనగ కొనుగోళ్లను కూడా ప్రారంభించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకున్న తర్వాత ఎమ్మెల్యే పాయల్ శంకర్ వీడియోలు విడుదల చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి, రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజ కోనే వరకు విశ్రమించం

### మాజీ మంత్రి జోగు రామన్న



ప్రజాపక్షం/మావల: రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. శనగలు, జొన్నల కొనుగోలు కోరుతూ శనివారం జైనథ్, బేల మండలాల్లో రైతులు చేపట్టిన జాతీయ రహదారి దిగ్బంధనానికి ఆయన మద్దతు తెలిపారు. కొబ్బాయి సిర్సన్న వద్ద జరిగిన రాస్తారోకోలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు కొన్నామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలతో రైతులను ఇబ్బంది పెడుతోందని విమర్శించారు. స్థానిక ఎంపి, ఎమ్మెల్యేలు స్వలాభం కోసమే చూస్తున్నారని, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అన్నదాతలకు అండగా ఉంటూ మరిన్ని ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 14లోపు పదో తరగతి సప్లమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపు

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ఖరారు చేశారు. ఈ నెల 14వ తేదీ లోపు విద్యార్థులు తమ పరీక్ష ఫీజును చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ఫీజును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్సైట్ నుండి ఆన్‌లైన్‌లో చెల్లించాలని ఆయన సూచించారు. ఈ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్5 నుండి జూన్ 11 వరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. ఫీజు వివరాలను వెల్లడిస్తూ, మూడు లేదా అంతకంటే తక్కువ సబ్జెక్టులు ఉన్నవారు 110 రూపాయలు, మూడుకంటే ఎక్కువ సబ్జెక్టులు ఉన్నవారు 125రూపాయలు చెల్లించాలని డిఇఓ పేర్కొన్నారు. నిర్ణీత గడువు ముగిసినప్పటికీ, 50 రూపాయల అపరాధ రుసుముతో పరీక్ష జరిగే తేదీకి రెండు రోజుల ముందు వరకు కూడా ఫీజు చెల్లించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.